453) భూపాళం

ప॥ ఎందాక నిద్ర నీ కిదె తెల్లవారె గదె। యిందిరారమణ నీ విటు మేలుకొనవే॥

చ॥ కమలనాభుడ నీకు గంగాదినదులెల్ల। నమర మొకమజ్జనం బాయితముసేసె।
తమితోడ గనకాద్రి తానే సింహాసనము। విమలమై యొప్పె నదె విచ్చేయవే॥

చ॥ హరి నీకు నజుడు పంచాంగంబు వినిపించ। నిరతమగువాకిటను నిలిచినాడు।
సురలు నీయవసరము చూచుకొని కొలువునకు। సరవి నాజ్ఞత్తపడి సందడించేరు॥

చ॥ కామధేనువు వచ్చె కనుగొనుటకై నీకు। శ్రీమహాదేవి నీచేలాగు కదివో।
యీమహిమ శ్రీవేంకటేశ నీకే చెల్లె। కామించి యన్నియును గైకొంటి విపుడు॥